# 42 కిలోల గంజాయి దహనం

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 16, (ప్రజా జ్యోతి)



జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ప ట్టుబడిన గంజాయిని పోలీసు లు గురువారం దహనం చేశా రు. గంజాయి డిస్పోజల్ కమి టీ ఆధ్వర్యంలో దాదాపు 42 కిలోల గంజాయి దహనం చేశా రు. ఇటీవల కాలంలో అదిలా బాద్ జిల్లాలో నమోదైన 18 కే సుల్లో పట్టుబడ్డ 41 కిలోల 91 8 గ్రాముల గంజాయిని దహ నం చేసినట్లు పోలీసులు తెలి పారు.దహనం చేసిన 21.057 కిలోల గంజాయి మొక్కలు, 20.861 కిలోల ఎండు గంజా యి ఉన్నట్లు పేర్కొన్నారు. ని జామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి వద్ద గల శ్రీ మెడికేర్ సర్వీసెస్ సెంటర్ వద్ద ఈ గంజాయి దహ నం చేశారు.ఇందులో కమిటీ సభ్యులు అదనపు ఏఎస్పీ బి సురేందర్ రావు, డిసిఆర్బి ఎస్ ఐ హకీమ్, సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 17-10-2025 | పేజీలు: 16





# మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రుతుక్రమ, పరిశుభ్రత నిర్వా హణ పుస్తక ఆవిష్కరణ

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి)

బాలికా సాధికారత, బాలల హక్కుల పరిరక్షణయే ముఖ్య ఉద్దేశంగా ఆదిలాబాద్ జిల్లా లోని 25 పాఠశాలలలో మహి త స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యం లో నిర్వహించబడుతున్న కా ర్యక్రమాలలో భాగంగా గురు వారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ వేదికగా నిర్వహించిన కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రుతుక్రమ పరిశుభ్రత నిర్వాహణ కు సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం 50 మంది బాలి కలకు ఒక్కొ క్కరికి 5,000/- రూపాయల చొప్పున రెండు లక్షల 50 వేల రూపాయల వి లువగల స్కాలర్షిప్ లు పంపి ణీ చేశారు. దీంతో పాటు స్కూ ల్ బ్యాగులు,విద్యా సంబంధిత సామాగ్రి పంపిణీ చేశారు. బా లికా సాధికారత ఉద్దేశంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం లో భాగంగా ఆదిలాబాద్ అర్బ న్, ఆదిలాబాద్ రూరల్, తాం సి, భీంపూర్ మండలాల లోని 25 పాఠశాలల విద్యార్థులకు బాలల హక్కులు, బాల్య వివా హాల నిషేధం, బాలలకు సం బంధించిన సమస్యల కొరకు ఏర్పాటు చేయబడిన టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి, కెరీర్ గైడె న్స్ గురించి, రుతుక్రమ పరిశు భ్రత నిర్వహణ గురించి అవగా హన కార్యక్రమాలు నిర్వహిస్తు బాలికల అభ్యున్నతికి తోడ్పా టు అందిస్తున్నారు. అలాగే బాల్యవివాహ నిషేధ చట్టం, బాల్యవివాహాలను నిర్వహిం చడం కోసం తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యల గురిం చి 25 పాఠశాలల ఉపాధ్యా యులకు శిక్షణ నిర్వహించా రు. బాల్యవివాహాల గురించి అవగాహన, అత్యవసర సమ యాల్లో బాలల రక్షణ కొరకు ఏర్పాటు చేయబడిన టోల్ ఫ్రీ నంబర్లతో కూడిన పోస్టర్లను 25 పాఠశాలలలో ఏర్పాటు చే శారు. పాఠశాలల పరిధిలోని ఆవాస ప్రాంతాలలో బడి బ యట పిల్లలను బడిలో చేర్పిం చడం కోసం ఎన్రోల్మెంట్ డ్రైవ్ లు నిర్వహించి చదువు యొ క్క ఆవశ్యకతను సమాజానికి తెలుపుతూ అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిశా, అడిషనల్ కలెక్టర్ రాజేశ్వర్, స్టేట్ ప్రోగ్రాం మేనేజర్- చైల్డ్ ప్రొటెక్షన్ వింగ్ యూనిసెఫ్ డేవిడ్ రాజు, జిల్లా సంక్షేమ అధికారి మిల్క, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రా జేంద్రప్రసాద్, మహితా స్వచ్ఛం ద సంస్థ డైరెక్టర్ రమేష్ శేఖర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, విద్యా శాఖ సిఎం ఓ తిరుపతి, ఏ ఎం ఓ అజయ్ కుమార్, సెక్టో రియల్ ఆఫీసర్ రఘు రమణ, 25 పాఠశాలల ఉపాధ్యాయు లు, విద్యార్థినీలు, విద్యార్థినీల పోషకులు, మహిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సుజాత, ఆదర్శ్, ప్రవీణ్ లు పాల్గొన్నా రు.

# తెలంగాణ రాష్ట్రం 2014 విద్యా విధానం, ప్రగతి పథం ద్వారా విద్యా రంగంలో సమగ్ర మార్పు సాధించబోతుంది




తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల మంత్రి వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల ,16,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్రం 2014 విద్యా విధానం, ప్రగతి పథం ద్వారా విద్యా రంగంలో సమగ్ర మార్పు సాధించబోతుందని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, గనులు , భూగర్భశాస్త్ర శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి తెలిపారు. కన్ఫెడేరేషణ్ అఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఎల్ ) ఆధ్వర్యంలో హొటల్ ది పార్క్, సోమాజిగూడ, హైదరాబాద్ లో గురువారం నిర్వహించిన " ఎడు(ఈడియు ) సమ్మిట్ %-%ఫ్యూచర్ అఫ్ వర్క్, స్కిల్ల్స్ ,మైండ్ సెట్ ,ఇంపాక్ట్ " విద్యా సదస్సులో మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తాను సిఐఎల్ కు ప్రెసిడెంట్గా పనిచేశానని, ఆ


మిగతా 3లో


# పోలీస్ అమరవీరుల దినం కార్యక్రమాలు ప్రారంభం



- అక్టోబర్ 21నుండి 31 వరకు కార్యక్రమ నిర్వహణ
- తెలుగు,ఇంగ్లీష్,ఉర్దూ భాషలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల


2లో

# సింగరేణి లో మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించాలి

- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి



**మంచిర్యాల ,16,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణి లో మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు .శ్రీరాంపూర్ ఏరియా ఆర్ కే – 7 గన వద్ద గురువారం జరిగిన యూనియన్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు . దాదాపు సంవత్సర కాలం నుంఛి సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించకుండా, మెడికల్ బోర్డును ఎత్తి వేసే విధంగా ప్రయత్నాలు చేస్తూ ఉన్నారని ఆరోపించారు .ఈ విషయం లో గెలిచిన గుర్తింపు , ప్రాతినిధ్య సంఘాలు అవకాశం దొరికిన స్ట్రక్చర్ సమావేశంలో మాట్లాడకుండా దానిని బహిష్కరించి బయటకు వచ్చి మేనేజర్లకు జిఎంలకు వినతి పత్రాలతో సరిపెడుతున్నారని, ఎక్కడైతే మాట్లాడాలో అక్కడ మాట్లాడకుండా కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్నారన్నారు. అలాగే వీటీసీ లో ట్రైనింగ్ పొంది ఉన్న డిపెండెంట్ ఉద్యోగులు వై పోస్టింగ్ ల గురించి ఎదురుచూస్తున్నారని ఈ పోస్టింగును వెంటనే భర్తీ చేయాలన్నారు అన్ని సంఘాలను కలుపుకొని పోరాటం చేస్తామన్న గుర్తింపు సంఘం నాయకులు ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు దాటిన సమస్యలు పరిష్కారం కానందున ఇప్పటికైనా అన్ని సంఘాలను కలుపుకొని పోరాటాలకు పిలుపునివ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సింగరేణి గురించి గొప్పలు చెప్పేటప్పుడు సంస్థకు రావలసిన బకాయిలపై చెప్పాలని దీనికి కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు పూర్తి బాధ్యత వహించాలని, లేదంటే భవిష్యత్తులో గత ప్రభుత్వ కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధుల ఎమ్మెల్యేల పరిస్థితిని గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ, రాష్ట్ర కమిటీ సభ్యులు కస్తూరి చంద్రశేఖర్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కొమ్ము సమ్మయ్య , కొమ్ము ప్రవీణ్, ఇత్తినేని వెంకటేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు .



## తెలంగాణ రాష్ట్ర బంద్‌కు భీమారం మండల బీసీ సంఘాల ఐక్య వేదిక సంపూర్ణ మద్దతు

**మంచిర్యాల ,16,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** రాష్ట్ర వ్యాప్తంగా 18 న తెలంగాణ బంద్ కు మంచిర్యాల జిల్లా భీమారం మండల బీసీ సంఘాల ఐక్య వేదిక గురువారం సంపూర్ణ మద్దతు తెలియజేసి నిరసనలకు కూడా పిలుపునిచ్చారు . అగ్రవర్ణలు చేస్తున్న కుట్రలో భాగంగా బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టులో వ్యతిరేకంగా కేసు వేయటం వల్ల,తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ బీసీ జెఎసి రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన బంద్ నేపథ్యంలో భాగంగా భీమారం మండల బీసీ కుల సంఘాల ఐఖ్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని బీసీ కుల సంఘాల నయకూ పాల్గొన్నారు . ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్రం ప్రభుత్వాలు బీసీల జనాభా ప్రకారం రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు .సమావేశం లో ఉద్యమం కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో భీమారం మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీసీ కుల సంఘాలు పాల్గొన్నారు .

## బీసీ సంఘాల బందుకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు



**మంచిర్యాల ,16,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** బీసీ సంఘాల ఐక్యవేదిక జేఏసీ ఈనెల 18 న తలపెట్టిన బందుకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని తెలుగుదేశం పార్టీ దాని అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి మణిరాం సింగ్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రధాన లక్ష్యం బడుగు, బలహీనవర్గాల సంక్షేమేనని అన్నారు . టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ బడుగు, బలహీన వెనుకబడిన వర్గాలను చైతన్యపరుస్తూ రాజ్యాధికారం కల్పించే దిశగా కృషి చేస్తూనే ఉంటారని, పాలక ప్రభుత్వానికి నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు . బీసీలను అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు క్షమించరని అన్నారు . బీసీలు దేశానికి వెన్నుముక లాంటి వారని తెలుగుదేశం పార్టీ బీసీలకు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అవకాశాలు కల్పించిందని, మొట్టమొదటిసారిగా 33 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించింది తెలుగుదేశం పార్టీ అని , బీసీ సంఘాల నాయకులు ఐక్యంగా సకలజనుల సమ్మె చేసి తెలంగాణ సాధించుకున్నామని, తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ల సాధించుకునే అంతవరకు అలాగే బీసీ రిజర్వేషన్లను కూడా సాధించుకునే అంతవరకు పోరాటం చేద్దామని తెలిపారు .ఈ సమావేశంలో పార్టీ యూనియన్ నాయకులు టి మణిరామ్ సింగ్, ఎస్సీఎల్ యు ప్రధాన కార్యదర్శి గద్దల నారాయణ, ఎస్సి ఎల్ యు ఉపాధ్యక్షులు గొల్లుమల్లయ్య, జీవరత్నం, చింత రమేష్, ఆర్ గంగాధర్ గౌడ్, ఎస్ ఎస్ పాండే ,ఎస్.కె అస్గర్ పాషా, ఎండి హాసన్, గైని తిరుపతి, ఎం రాజయ్య, భూపాల శంకర్ ,బొల్లు సత్యనారాయణ, మాదాసి గోపాల్ లు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులకు కొత్త వెలుగు....

**చింతల మానేపల్లి:అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం లోని చింతలమానేపల్లి మండలం,డబ్బా గ్రామంలో బా రెగూడ ప్రధాన రహదారి పక్కన మహాత్మా జ్యోతిరావు, పూలే సావిత్రి బాయి పూలే దంపతుల విగ్రహాలకు కొత్త వెలుగు కొరకు కలర్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మోర్లే పోషయ్య, జయంతూ,మాలి సంఘం నాయకులు పూలే సేవ సమితి సభ్యులు, గుర్లే శ్రీనివాస్,నీకోడే చుక్కయ్య తదితరులుపాల్గొన్నారు..



# గూడెం గ్రామ పంచాయతీని ఏజెన్నీ నుండి తొలగించలి



**దండేపల్లి,అక్టోబర్16 (ప్రజాజ్యోతి) :** దండేపల్లి మండలంని గూడెం గ్రామపంచాయతీ ని ఏజెన్సీ నుండి తొలగించి ఎన్నికలు జరిపించాలని కోరుతూ గురువారం గూడెం గ్రామంలో నీ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో తాసిల్దార్ రోహిత్ దేశ్పాండే కు గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 35 సంవత్సరాల నుండి ఎన్నికలు లేక గ్రామ అభివృద్ధి కుంటుపడుతుందని వివరించారు సుప్రీంకోర్టులో కేసు పెండింగ్ ఉన్నందున మళ్లీ గ్రామపంచాయతీ ఎన్నికలు నిలుపుదల చేయడంతో ఎన్నికలు జరిగే అవకాశం లేనందున అధికారులు సర్వే చేసి వన్ ఆఫ్ సెవెంటీ నీ తొలగించాలని కోరారు. గ్రామంలో ఒక్క గిరిజనుడు కూడా లేనందున గ్రామపంచాయతీ ని ఏజెన్సీ నుండి తొలగించాలని వివరించారు.

# ఓటర్ కార్డు సంబంధిత దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి
- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ ,అధికారులు



**మంచిర్యాల ,16,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో నూతన ఓటరు కార్డులు, ఓటరు జాబితా, సంబంధిత దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాదు నుంచి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ, నూతన ఓటర్ కార్డు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, ఓటరు జాబితాలో వంద వయసు పైబడిన ఓటర్లను గుర్తించాలని, వారి వివరాలను తగిన ఆధారాలతో సమర్పించాలన్నారు. బూత్ స్థాయి అధికారులను నియమించి వారి వివరాలను పోర్టల్ లో నమోదు చేయాలని, వారికి నూతన ఓటరు కార్డులను అందించాలని, ఫారం 6, 7, 8 లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, నూతన ఓటర్ కార్డుల కోసం నమోదు చేసుకున్న అర్హత గల అభ్యర్థులకు తపాలా శాఖ ద్వారా ఓటరు కార్డుల పంపిణీ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, పంపిణీ చేయబడిన వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, నూతనంగా నమోదైన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వంద సంవత్సరాల వయసు పైబడిన ఓటర్లను గుర్తించి వారి నిజ వయసు ఆధారంగా సవరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బూత్ స్థాయి అధికారులకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీకి చర్యలు తీసుకోవడంతో పాటు పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉపపాలన అధికారి చంద్రకళ, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ వలియత్ అలీ, బెల్లంపల్లి తహసిల్దార్ కృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ :




**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 16 ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మితమవుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయ సంఘాల సభ్యులకు రుణ సదుపాయాలు కల్పించి వ్యాపారాలు చేసి ఎదిగేందుకు ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాం

- వైద్య విధాన పరిషత్ కమీషనర్ అజయ్

**లక్షెట్టిపేట,అక్టోబర్ 16(ప్రజా జ్యోతి):** రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమీషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. గురువారం సాధారణ తనిఖీల్లో భాగంగా పట్టణంలోని 30 పడకల ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయనే వివరాలను స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నట్టు తెలిపారు. ఓ పీ, ఐ పీ ల సంఖ్య గతంలో కంటే ఎక్కువగా పెరిగిందని వివరించారు. అంతేకాకుండా ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగినట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఉద్యోగుల హాజరును పరిశీలించినట్లు తెలిపారు. అంతేకాకుండా రాత్రి వేళల్లో విధులు నిర్వహణపై వివరాలు సేకరించినట్లు వివరించారు.ల్యాబ్, స్కానింగ్ ఇతర సేవలు అందుబాటులో ఉన్నాయని రోగులకు తెలిపారన్నారు. ఆసుపత్రి పరిశుభ్రత విషయంలో మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు.రోగులకు అన్ని సేవలు అందుతాయని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే ఆసుపత్రి ఖాళీగా ఉన్నటువంటి వైద్యుల పోస్ట్ లను భర్తీ చేస్తామని తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీలో ఆయన వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆకుల శ్రీనివాస్, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.






# తెలంగాణ రాష్ట్రం 2014 విద్యా విధానం, ప్రగతి పథం ద్వారా విద్యా రంగంలో సమగ్ర మార్పు సాధించబోతుంది

అనుభవం తెలంగాణలో విద్యా, పరిశ్రమల అనుసంధానానికి ఎంతో తనకు ఉపయోగపడుతుందన్నారు. కొత్త విధానం ఆంగన్వాడీ నుంచి విశ్వవిద్యాలయం వరకు సమగ్ర మార్పులు తీసుకువస్తూ, ఉద్యోగాలను కోరుకునే యువతను కాకుండా ఉద్యోగాలను సృష్టించే నాయకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని, 2023-24 లో 87 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 2030 నాటికి రెండింతలు అవుతుందని తెలిపారు. విద్యా వ్యవస్థను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మార్చుకోవాల్సిన సమయం వచ్చిందని, పారంపరిక జ్ఞాన కేంద్రిత విద్యా విధానం నుంచి నైపుణ్య ఆధారిత విధానానికి మార్పు అవసరమని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన టి-గేట్ అలాగే ఇండస్ట్రియల్ ట్రైనింగ్ సెంటర్లు (ఐటిఐసి) త్వరలో పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించబోతున్నాయని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి వివరించారు .విద్యార్థులు తరగతి గదుల్లో మాత్రమే కాకుండా పరిశ్రమల్లో కూడా ప్రాక్టికల్ అనుభవం పొందేలా పాఠ్యాంశాలను రూపొందిస్తున్నామన్నారు .రాష్ట్రంలో స్థాపించబడిన కొత్త విశ్వవిద్యాలయాలు వచ్చే విద్యా సంవత్సరంలో 5 వేల మంది విద్యార్థులను చేరదీసేలా విస్తరించనున్నాయని, అలాగే ఎ-%×% ఆధారిత డిజిటల్ యూనివర్స్ ప్లాట్‌ఫారమ్ ద్వారా 1 లక్ష మందికి పైగా విద్యార్థులు నైపుణ్య శిక్షణ పొందే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 2026 నాటికి 200 ఎ-%×% స్టార్టప్‌లకు మద్దతు, 200 ఎకరాల్లో ఎ-%×% పార్క్ అభివృద్ధి ప్రణాళికలో ఉందన్నారు .కోర్ ఇంజినీరింగ్ రంగాలు మళ్లీ బలోపేతం కావాలని, ముఖ్యంగా సివిల్ ఇంజినీరింగ్ వంటి రంగాల్లో ప్రతిభావంతులైన యువతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, భవిష్యత్‌లో డిగ్రీల కంటే స్కిల్స్ కే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని, ఆటోమేషన్ మరియు డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వల్ల తెలంగాణకు అపారమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. విద్యా రంగంలో ఇన్నోవేషన్, స్టార్టప్‌లు, ఎంట్రప్రెన్యూర్షిప్‌ను ప్రోత్సహిస్తూ యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

**దండేపల్లి,అక్టోబర్16 (ప్రజాజ్యోతి):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మదర్ థెరిసా పాఠశాలకు చెందిన కన్నెపల్లి గ్రామానికి సంబంధించిన విద్యార్థిని జి. మాన్యశ్రీ 6వ తరగతి ఎంపిక అయిందని పాఠశాల ప్రిన్సిపాల్ అనూప్ జార్జ్, మేనేజర్ షైన్, కరస్పాండెంట్ లింటో పి ఈ టి లు సుద్దాల దీపిక, గారె పవన్ తెలిపారు. తేది అక్టోబర్ 16, 17, 18 వ తేదీలలో హైదరాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననుంది.





# ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**దండేపల్లి,అక్టోబర్16 ప్రజాజ్యోతి :** దండేపల్లి మండల కేంద్రం లో ఎంపిడివో కార్యాలయంలో గురువారం దండేపల్లి తాళ్లపేట వైద్యాధికారులు,108 అంబులెన్స్ సిబ్బంది అధ్వర్యంలో సీపీఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జాగర్లమూడి దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ సీపీఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దండేపల్లి, ఎంపిడి ఓ ప్రసాద్ దండేపల్లి వైద్యాధికారి డాక్టర్ సతీష్, తాళ్ళపేట వైద్యాధికారి క్రాంతి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, పిహెచ్‌సి సిబ్బంది, 108 సిబ్బ%శీ%ది, ఈఎంటి జనార్దన్, నర్సయ్య, పైలట్ గోపిలు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడిని ఎలా అధిగమించాలి?

**డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వైద్యుడు లింగ రెడ్డి.**

**లక్షెట్టిపేట అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వైద్యుడు లింగ రెడ్డి ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యం పై గురువారంఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా మానసిక వైద్యానిపుణుడు సునీల్ కుమార్ పిల్లల మానసిక సమస్యలపై అవగాహన కల్పించారు. పరీక్షల పైన ఒత్తిడిని ఎలా నివారించుకోవాలో తెలిపారు . అలాగే లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎలా సన్నద్ధం కావాలో చక్కగా వివరించారు. అంతేకాదు ఏవైనా మానసికంగా బాధలు అనిపిస్తే కచ్చితంగా పక్కవారితో పంచుకోవాలని ఈ విధంగా చేస్తే చాలావరకు సమస్యలు పరిష్కారం అవుతాయని వివరించారు. చెప్పుకోలేని సమస్య ఎదురైనప్పుడు, మొహమాట పడకుండా 14416 టోల్ ఫ్రీ నెంబరికి కాల్ చేసి సమస్య వివరించాలని తప్పకుండా మానసిక సమస్య తీరుతుందని చెప్పారు. తర్వాత ఆరోగ్య వైద్యాధికారి సతీష్ కుమార్ కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు చేయవలసిన అత్యవసర ప్రాథమిక చికిత్స అయినటువంటి సి పి ఆర్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులతో కూడా ప్రాక్టీస్ చేయించారు. జిల్లా అధికారి లింగారెడ్డి ధూమపానం మనుషుల ఆరోగ్యానికి ఎంత హాని చేస్తుందో వివరించారు. తర్వాత విద్యార్థులు తమకున్న సందేహాలను నివృత్తి పరుచుకున్నారు. తమ అభిప్రాయాలను వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ రమా కళ్యాణి మాట్లాడుతూ పిల్లలకు తెలియనటువంటి చక్కటి విషయాలను వివరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమా కళ్యాణి , వైస్ ప్రిన్సిపాల్ గీతాంజలి , జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ శిరీష, హెల్త్ సూపర్వైజర్ పల్లవి, అలాగే మెంటల్ వెల్ బీయింగ్ ట్రైనర్స్ గీతాంజలి, సుజాత ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థ పాల్గొన్నారు.




# బిసిల తెలంగాణ బంద్ కు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు

**మంచిర్యాల ,16,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** , బిసి ఉద్యమకారులు తలపెట్టిన ఈనెల18న తెలంగాణ బందుకు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ గురువారం తెలిపారు . ఈ బందుకు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న వర్తక, వాణిజ్య రంగాల యజమానులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు . భారతదేశ ఆర్థిక రాజకీయ సాంఘిక అసమానతల కారణంగా 1952 లో రాజ్యాంగం నిర్మాణ కర్తలు రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచారని, ఈ మేరకు ఆయా వర్గాలకు సాంఘిక ఉపసమనం కొంత కలిగింది. ఉద్యోగాలలో,విద్యలో, రాజకీయ పదవులలో కొంత భాగం లభించింది. దానితో సామాజిక పొందికల్లో కొంత భాగం అయ్యారన్నారు . ఇది సామాజిక న్యాయం కోణంలో కొంత ఉపయోగం జరిగిందని, అయితే దీనితోనే సంపూర్ణ సామాజిక న్యాయం జరగలేదని, అయితే ఎస్సీ ,ఎస్టి బీసీ, మైనారిటీ వర్గాలు అందులో మరింత వెనుకబడిన వారికి సామాజిక న్యాయం జరగాలన్నారు . దీనికి ఆయా జనాభా ప్రతిపాదికగా వర్గీకరణ జరిగి అన్ని ఉపాధి ఉద్యోగుల విద్య రాజకీయ పదవుల రంగాలలో తగిన భాగస్వామ్యం అందుకోగలిగాలన్నారు . 42 శాతం రాజకీయ రిజర్వేషన్ల కోసం బీసీ వర్గాలు ఐక్యంగా చేస్తున్న కార్యక్రమాలు అన్నిటికీ తమ పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ, ఈ బంద్ ను విజయవంతం చేయవలసిందిగా అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిస్తున్నమన్నారు ఈ కార్యక్రమంలో. పార్టీ నాయకులు. ముంజంపల్లి సాది. సాదిక్. గణేష్. దేవయ్య. మల్లేష్, హాజరు అయ్యారు .



# గురుకుల పాఠశాలల్లో దరఖాస్తుల స్వీకరణ...

**౼ కలెక్టర్ కుమార్ దీపక్**



**లక్షెట్టిపేట అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):** జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ, విద్యార్థులు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 17 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా లక్షెట్టిపేట (బాలికల) గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్, ర్యాంకు ధ్రువీకరణ పత్రాల నకలు ప్రతులు జత పరచాలని సూచించారు. లక్షెట్టిపేట, చెన్నూరు, మందమర్రి, బెల్లంపల్లి (బాలికలు), బెల్లంపల్లి, కాసిపేట, కోటపల్లి, మంచిర్యాల, జైపూర్ (బాలుర) సాంఘిక సంక్షేమ గురుకులాలలో ఖాళీగా ఉన్న సీట్లను ఈ నెల 18న లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేసి, భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. బాలికల గురుకులాలలోని 6వ తరగతిలో ఎస్ సి 6, ఎస్టి 2, బీసీ 3, జనరల్ 3, మైనారిటీ 2 సీట్లు ఉన్నాయని, 7వ తరగతిలో బీ సి 5 సీట్లు, 8 వ తరగతిలో ఎస్ సి 4, ఎస్టి 1, బీసీ 10, జనరల్ 6, మైనారిటీ 5, 9వ తరగతి లో ఎస్ సి 3, ఎస్టి 4, బీసీ 4, జనరల్ 5, మైనారిటీ 3 సీట్లు ఉన్నాయని తెలిపారు. బాలుర గురుకులాలలో 5వ తరగతిలో, ఎస్టి 3, జనరల్ 3, మైనారిటీ 2 సీట్లు, 6వ తరగతిలో ఎస్ సి 9, ఎస్టి 5, జనరల్ 1, మైనారిటీ 6 సీట్లు, 7వ తరగతిలో ఎస్ సి 5 సీట్లు, 8వ తరగతిలో ఎస్ సి 8, బీసీ 8, జనరల్ 6, మైనారిటీ 8, 9వ తరగతి లో ఎస్ సి 11, బీసీ 4, ఓసీ 7, మైనారిటీ 5 సీట్లు ఉన్నాయని తెలిపారు.

# వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

**జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్**




**కాగజ్‌నగర్ రూరల్: అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** దేశానికి అన్నం పెడుతున్న వ్యవసాయ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిన ఏడాదికి ?12,000 సాయం వెంటనే అమలు చేయాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు ఉచిత విద్య, వైద్యం, 50 ఏళ్లు దాటిన వారికి నెలకు ?7,500 పింఛన్ మంజూరు చేయాలని సూచించారు. పెండింగ్ వేతనాలు విడుదల చేసి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# ఆలయ 41వ వార్షికోత్సవ గోడప్రతుల కరపత్రాల ఆవిష్కరణ

**ఖానాపూర్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో పవిత్ర ఉత్తర గోదావరి వాహిని ప్రాంతంలో భక్తాదులచే నిర్మించిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 41 వ బ్రహ్మోత్సవాలల్లో భాగంగా గురువారం స్వామివారి ఆహ్వాన కరపత్రాలు గోడ ప్రతుల ఆవిష్కరణ కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర దేవస్థానం పద్మావతి నగర్ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న, తాజా మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజుర సత్యం ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ప్రతి ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ ఏడు కూడా వారం రోజులపాటు స్వామివారి కార్యక్రమాలు కళ్యాణం ఉత్సవం రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ చక్రపాణి నరసింహ మూర్తితెలిపారు ఇందులో ప్రధాన కార్యదర్శి నిమ్మల రమేష్, యూత్ అధ్యక్షులు నడిమట్ల సురేష్ ఆలయ కమిటీ సభ్యులు లింగాల రాము,రామ్ భీమన్న,నడిమట్ల రమేష్, గౌరికర్ రాజు, లింగాల లక్ష్మణ్,ఆకుల సురేష్, రాపెల్లి రాజు యాదవ్,కోల సంతోష్, షికారు శంకర్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీస్ బృందం.

**చింతల మానేపల్లి:అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని చింతలమానేపల్లి మండలం బాబాసాగర్ గ్రామంలో 2025అక్టోబర్ 16న సాయంత్రం సమయంలో టాస్క్ ఫోర్స్ బృందం దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకున్నారు. ఈ దాడిలో రూ.16,080/- నగదు మరియు 52 పేకాట ముక్కలు స్వాధీనం చేసి, చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు, వారిపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశారు.

**అరెస్టయిన వ్యక్తులు:**

1. బోర్కుటే విఠల్, తండ్రి :లక్ష్మణ్, నివాసం: కౌటాల.
2. ధండిగ చిలకయ్య, తండ్రి: భీమయ్య, నివాసం: కొత్తగూడెం, రేబ్బెన మండలం
3. నాగులపల్లి సురేంద్ర, తండ్రి: శంకర్, నివాసం: బాబాసాగర్
4. ఎర్రోళ్ల వెంకటేష్, తండ్రి: స్వామి, నివాసం: తాలోడి

తప్పించుకున్న వ్యక్తి1. ఉంద్రు పుండలిక్, తండ్రి: శివరాం, నివాసం: బాబాసాగర్

జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, మాట్లాడుతూ...జిల్లాలో అక్రమ, అసాంఘిక కార్యకలాపాలు ఎట్టి పరిస్థితుల్లోనూ



సహించబోమని హెచ్చరించారు. పేకాట, గాంబ్లింగ్, మద్యం అక్రమ రవాణా వంటి చర్యలు చెడు ప్రభావం చూపుతాయని, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనించిన వెంటనే డయల్ 100 లేదా 8712670551 నంబర్లకు సమాచారం అందించాలని ఎస్పీ ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ రైడ్ లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్,ఎస్ఐ కంధూరి రాజు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది మహమ్మద్, విజయ్, రమేష్, శేఖర్.తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్ల నిర్మాణ భూమి పూజ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**వాంకిడి, అక్టోబర్16(ప్రజాజ్యోతి ):** వాంకిడి మండలంలోని సోనాపూర్ గ్రామ పంచాయతీ లో ని కొలం గూడలో ఎస్టీ కోట కింద 27 ఇండ్లు మంజూరు అయినా ఇండ్ల నిర్మాణ పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించిన వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ గుర్నూలే నారాయణ ఈ యొక్క కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు దుర్గం జీవన్, వాంకిడి మాజీ ఉప సర్పంచ్ సెల్వట్కార్ పేంటు, సమేల గ్రామ అధ్యక్షులు రేపాక నాగభూషణం, వద్దురే సంతోష్, కొలం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆత్రం జల్పాత్రవ్, గృహ నిర్మాణ శాఖ ఏ ఈ నాగరాజు, కాంట్రాక్టర్ ఇస్మాయిల్,గ్రామ పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు గ్రామ పెద్దలు,మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బంద్ జయప్రదం చేయాలని పిలుపు

**మందమర్రి, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ కమిటీ అధ్యక్షుడు సకినాలశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, గౌరవ అధ్యక్షులు పోలు శ్రీనివాస్ అధ్వర్యంలో గురువారం పట్టణ ప్రెస్ క్లబ్ వేదికగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.సి నాయకులు మాట్లాడుతు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు హైకోర్టు స్టే నేపథ్యంలో తమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు 18వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా బంధు పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. ఉత్పత్తి, ఉత్పాదక అధిక సంఖ్యలో కులాలుగా ఉన్న బీసీలను ఎన్నో ఏళ్లుగా అణిచివేస్తూ, బీసీల హక్కులను కాలరాస్తున్న అగ్రవర్ణాల కుట్రల వల్ల 42 శాతం రిజర్వేషన్ కు హైకోర్టు స్టే ఇవ్వడం జరిగింది అని అన్నారు. అగ్రకులాలు కుట్రలు చేయడం మానుకోవాలని అన్నారు. బీసీల హక్కుల పోరాటం 18 రోజు జరగబోయే రాష్ట్ర బందు పిలుపుకు అన్ని కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు, కర్షక సంఘాలు, వ్యాపార సంఘాలు, ఆటో యూనియన్ లు, మహిళా సంఘాలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ముఖ్యంగా పట్టణంలోని అన్ని కుల సంఘాలు మద్దతు తెలుపుతూ నిర్వహించబోయే నిరసన ర్యాలీలో పాల్గొనాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనే



కాకుండా విద్య, ఉద్యోగ, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు పొందినప్పుడే బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుందని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని కోరారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ హక్కుల కోసం ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని, బీసీ హక్కుల కోసం అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు, ముఖ్య సలహాదారులు రాంసాని శేఖర్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బేర వేణుగోపాలరావు, ఉపాధ్యక్షులు దేవరపల్లి ప్రభాకర్, వై. రాజు, జమాల్ పూరి నర్సోజి, గట్ల సారంగపాణి, మునిశెట్టి సత్యనారాయణ, పోలు సంపత్, పోల్ కుమార్, నరసింహచారి, రాయబారపు వెంకన్న, సముద్రాల శ్రీనివాస్, తరిగొప్పుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా నక్క శ్రీనివాస్ నియామకం..



**మందమర్రి, అక్టోబర్ 16(ప్రజాజ్యోతి):** మాల మహానాడు రాక్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ రత్నాకర్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించినట్లు బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశంలో కేతనపల్లి మున్సిపాలిటీకి చెందిన నక్క శ్రీనివాస్ లను మాల మహానాడు రాక్స్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ జాతీయ అధ్యక్షులు డాక్టర్ రత్నాకర్ శ్రీనివాస్ కు నియామక పత్రం అందజేశారు.

# బిసి కులాలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి

**కాగజ్‌నగర్ రూరల్: అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** కాగజ్‌నగర్ పట్టణంలోని యాదవ సంఘం భవనంలో బిసి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బీసీ లకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18న తెలంగాణ బిసి బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ,డబ్ల్యు,ఎస్ రిజర్వేషన్‌ను ఎవ్వరూ అడ్డుకోలేదని, కానీ బీసీ లకు 42% రిజర్వేషన్‌ను రెడ్డి జాగృతి కుట్రతో అడ్డుకుంటున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అంశంపై మౌనం వహించే రాజకీయ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ.జె.ఏ.సి జిల్లా వైస్ చైర్మన్ నీకోడే రవీందర్, పొన్న రమేష్, మాచర్ల శ్రీనివాస్, పుల్లం వెంకటేష్, మెహరాజ్, బీ.ఆర్.ఎస్ నాయకులు అంబాలా ఓదెలు, గోలేం వెంకటేష్, బి.జె.పి నాయకులు గజ్జల లక్ష్మణ్, కొండా తిరుపతి, పుల్ల అశోక్, టి.ఆర్.పి నాయకులు కడారి శ్రీనివాస్, దుర్గం నిరంజన్, గాదె సురేష్, పద్మశాలి సంఘం నాయకులు నాగేశ్వర్, బోగా వెంకటేష్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షులు జయదేవ్ అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# హై కోర్ట్ స్టేను కొనసాగించాలని ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ మంచిర్యాలలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన.

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 16, ప్రజా జ్యోతి:** హైకోర్టు స్టేను కొనసాగించాలని వచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూఈనెల18న బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, తెలంగాణ బహుజన విద్యార్థి సమాఖ్య (టి.బి.ఎస్.ఎఫ్) ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల జిల్లాలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ బహుజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిరి రాజేష్ మాట్లాడుతూ.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లపై హైకోర్టు స్టేను కొనసాగించాలని తీర్పునివ్వడం చాలా బాధాకరమని, ఈ తీర్పు బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా పన్నిన కుట్రగా భావిస్తున్నామని అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విధంగా జీవో9ను తీసుకొచ్చి షెడ్యూల్ను ప్రకటించినా, కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ ప్రభుత్వం ఆమోదించనందున స్థానిక సంస్థల ఎన్నికలు ఆగిపోయాయని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నట్లుగా పార్లమెంట్లో చట్టం చేసి బీసీలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కేంద్రము లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కేవలం



మతతత్వ రాజకీయాలను అనుసరిస్తూ, అగ్రవర్ణాలకే పెద్ద పీట వేస్తూ, బీసీలను విస్మరిస్తోందని వారు విమర్శించారు.. బీసీలను ఇంకెన్నాళ్లు వెనకబడేస్తారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు ప్రశ్నించారు. రాజకీయంగా బీసీలు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ప్రజలను కలుపుకొని బహుజన రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని, దానికి ఇదే సరైన సమయమని వారు తెలిపారు. ఈనెల 18 న తలపెట్టిన బందును బహుజనులందరూ విజయవంతం చేసి బీసీలకు అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బహుజన విద్యార్థి సమాఖ్య, (టీబీఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సాయికుమార్, జిల్లాఉపాధ్యక్షులు ఎస్.కె పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి జాగిరి రాజశేఖర్, మండల నాయకులు అభిలాష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు. ,

# వైభవంగా దండారి దర్బార్ ఉత్సవాలు

**కాసిపేట అక్టోబర్ (ప్రజా జ్యోతి):** డప్పుల చప్పుల్లు తుడుం మోతలు పర్ర, వెట్టే, ఘుమ్మేళ, వాయిద్యాల నడుమ పాటలు పాడుతూ చచ్చోయ్ కోలాట నృత్యాలు.. తలపై నెమలి పించాల టోపీ.. భుజానికి జంతువుల చర్మం.. మెడలో అడవుల్లో లభించే వనమూలికల హారాలు.. చేతిలో గంగారాం సోటా.. శరీరానికి విభూది రాసుకుని గుస్సాడి వేషధారణ తో కాసిపేట మండలంలోని సల్ఫల వాగు లో గల వెంకటాద్రి గుడిలో ఆదివాసి దండారి దర్బార్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దర్బార్ వేడుకల లో మొత్తం 5 దండారీ లు పాల్గొని ప్రదర్శించగా వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తిలకించారు దండారీ నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దండారీ ఉత్సవాల కొరకు ఒక్కొక్క దండారీ కి 15000 రూపాయల నిధుల ను ప్రభుత్వం మంజూరు చేయాలని ఆలయ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో కమిటీ సభ్యులను గొంది వెంకట రమణ సత్కరించారు ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన అదానీ కంపెనీ యాజమాన్యానికి అధికారులకు అందుకు కృషి చేసిన యూనియన్ సంఘం అధ్యక్షులు కోకిరాల సత్యపాల్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు



పూర్వకాలంలో తమ ఆది దైవం అనుగ్రహం వల్ల ఎత్మాసార్ ను పంపడం జరిగింది, దాని వల్లనే దీపావళి సందర్భంగా చారిత్రాత్మక మైనటువంటి దండారి వేడుకలను "సోలా డెంసా అట్రా వాజ" వాయిద్యాల రీతిలో ఒక్కో సగ,గా మొత్తం నాలుగు సగ,లు , గొండు, కోలాం అనేది వేరు కాదు, ఇద్దరు ఒకటే , గొండులు రాజులుగా.. కోలాములు పూజారులుగా ఉండే వారు నేటికీ అదే కొనసాగిస్తూ. ఒక్కో సగవారికి ఒక రకమైన వాయిద్యాలు.. ఇలా విభిన్నమైన శైలిలో వాయిస్తూ దండారి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది. ఆదివాసులు తమ ఆచార సాంప్రదాయాలను భావితరాలకు అందించే దిశగా పూర్వకాలం నుండి వస్తున్న ఆచార వ్యవహారాలను నేటికీ పాటిస్తూ తమ సంస్కృతికి జీవం పోస్తున్నారు.

# నేషనల్‌కు దూసుకెళ్లిన డిఏవి విద్యార్థినులు నితిక్ష-పూర్వ

**కాగజ్‌నగర్ రూరల్: అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** కాగజ్‌నగర్‌లోని డిఏవి లక్ష్మీపత్ సింగానియా పబ్లిక్ స్కూల్ విద్యార్థినులు జి. పూర్వా, వంగరి.నితిక్ష రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో విజయం సాధించి నేషనల్ స్థాయికి ఎంపికయ్యారు. హైదరాబాద్ లో జరిగిన డిఏవి రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో యూ-14 బాలికల విభాగంలో 32-34 కిలోల, 48%-%50 కిలోల బరువు కేటగిరీలలో పోటీ పడి అద్భుత ప్రతిభ కనబర్చారు. విద్యార్థినుల ఈ విజయంపై పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, క్రీడా విభాగం ఇన్‌చార్జ్ మరియు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.



# జిల్లాస్థాయి ట్రైబల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రతిభ.

**జన్నారం,అక్టోబర్16(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి ట్రైబల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో నిర్వహించిన అన్ని ఆటల పోటీల్లో జన్నారం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించారు.కబడ్డీ సీనియర్స్ విభాగంలో జె. రాహుల్, మహేందర్ కెప్టెన్,వైస్ కెప్టెన్లు గా, ఖో ఖో సీనియర్స్ విభాగంలో ఆర్.యువరాజ్,దుర్గా దాస్,ఎన్. విలాస్, ఎస్. గణేష్, జూనియర్ ఖోఖో విభాగంలో ఎస్ ఈశ్వర్, కే. రంజిత్, వాలీబాల్ జూనియర్స్ లో ఏం సంతోష్, అథ్లెటిక్స్ విభాగంలో మూడు కిలోమీటర్లు, 1.5 కిలోమీటర్ రన్నింగ్ లో ఆర్. యువరాజ్, టీ.చందులాల్, 800 మీటర్ల విభాగంలో ఆర్.దుర్గా దాస్, ఆర్ కిరణ్, 200 మీటర్స్ విభాగంలో, ఆర్. సాయికిరణ్ హై జంప్లో, లాంగ్ జంప్ లో ఆర్ కిరణ్, జూనియర్ అథ్లెటిక్స్లో ఏ. సంతోష్ 200, 400 మీటర్ల విభాగంలో, డిస్కస్త్రోలో జె. రాహుల్ వీరంతా జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి, ఏటూరునాగారంలో నిర్వహించే జోనల్ స్థాయి ట్రైబల్ స్పోర్ట్స్ మీట్ కు ఎంపికైనారని, జిల్లాలోని 16 గిరిజన ఆశ్రమ పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీలలో జన్నారం గిరిజన ఆశ్రమ హై స్కూల్ విద్యార్థులు అన్ని ఆటలలో మంచి ప్రతిభ కనబరిచి ఓవారల్ ఛాంపియన్షిప్ సాధించినందుకు ప్రధానోపాధ్యాయులు ఎం శివరాజం మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను మరియు వారిని ఆ స్థాయికి తీసుకెళ్లిన పిడి ఆర్ గణేష్ ను అభినందించారు.

# ఉపవాస దీక్షల ముగింపు సభ కు భారీగా తరలి వచ్చిన క్రైస్తవులు

**కాసిపేట అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా సోమగూడెం రహదారి లో గల కల్వరీ చర్చి లో 50 రోజుల ఉప వాస దీక్షల ముగింపు సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి ఏడాది పాస్టర్ ప్రవీణ్ 50 రోజులు ఉపవాస దీక్షలు చేపడుతారు. జిల్లాతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో క్రైస్తవులు తరలిరానుండగా సుమారు 100 ఎకరాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. సుమారు 2 లక్షల మంది హాజరవుతారని నిర్వాహకులు అంచనా వేసి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.ఒక రోజు ముందుగానే దేశ నలమూలల నుంచి భారీగా క్రైస్తవులు సభ వద్దకు చేరుకోగా బెల్లంపల్లి సోమగూడెం ప్రాంతాలు జనసంద్రమయ్యాయి. చర్చి సమీపం నుంచి సభ వరకు రహదారి పక్కన భారీగా హెూటళ్లు తినుబండరాలు, బొమ్మలు వివిధ రకాల తాత్కాలిక షాపులను ఏర్పాటు చేశారు. దీంతో పాటు రాష్ట్ర, జిల్లా ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు పోలీస్ ఉన్నతాధికారులు భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించి పలు సూచనలు చేయగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు సోమగూడెం, బెల్లంపల్లి రహదారి ప్రాంతం మొత్తం జన సంద్రమైంది.





# గాలి కుంట వ్యాధి సోకకుండా పశువులకు టీకాలు వేయించాలి

ఖానాపూర్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి ) : జాతీయ పశు వ్యాధి నియంత్రణ లో భాగంగా గాలికుంట వ్యాధి నిరోధక టీకాలను ఈనెల 16 న ప్రారంభించి నవంబర్ 14 దాకా టీకాలు ఇవ్వనున్నట్లు నిర్మల్ జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ హైట్ల రాజేశ్వర్ ఖానాపూర్ వెటర్నరీ అధికారి ఏ డి హెచ్ ఎస్ రామచంద్రుడు ఓ ప్రకటనలో తెలిపారు ఈ అవకాశాన్ని పశు సంపద గల రైతులు సద్వినియోగం చేసుకొని పశు పోషణలో భాగంగా జాతి నియంత్రణటి కాలను తీసుకోవాలని కోరారు ఖానాపూర్ పట్టణంలోని పశు యజమానులు రైతులు తమ (ఆవులు ఎద్దులు గేదలకు) పశువులకు వ్యాక్సిన్ ఇప్పించుకోవాలని కోరారు

# సరైన పోషణతోనే ఆరోగ్య వంతమైన సమాజం

పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే



నిర్మల్, అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్, అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సరైన పోషణ తో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. సరైన పోషక ఆహారం అందించడం, దాని అవగాహన కల్పించడం లో అంగన్వాడీ సిబ్బంది పాత్ర ముఖ్యమైనదని పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన పోషకాహార సంబంధిత పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ అధికారులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరవీరుల దినం కార్యక్రమాలు ప్రారంభం

నిర్మల్, అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు పోలీసు అమరవీరుల దినం (పోలీస్ ఫ్లాగ్ డే) ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినం "పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా కార్యక్రమాలను అక్టోబర్ 21వ తేది నుండి అక్టోబర్ 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని,ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పత్రిక సోదరులు , ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయ వంతం చెయ్యాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ఇట్టి కార్యక్రమాలలో భాగంగా అక్టోబరు 21 నుండి 25వ తేది వరకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి అందులో పోలీసు విధులు, పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక వినియోగం, షి టీం, భరోసా, సైబర్ సెక్యూరిటీ, ఆంటీ నార్కోటిక్ డ్రగ్, డాగ్ స్క్వాడ్ విభాగాల విధులు, ప్రజల రక్షణ లో పోలీసుల సేవలు, పోలీసులు చేసిన ప్రతిభ, త్యాగాలు మొదలగునవి విషయాలను ప్రజలకు, విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుంది. వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుంది. వ్యాసరచన పోటీలు మూడు భాషల్లో అనగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో అభ్యర్థులు పాల్గొనవచ్చును. రాసిన వ్యాసాన్ని ఆన్లైన్‌లో %https://forms.gle/jaWLdt2yhNrMpe3eA

**ఈ గూగుల్ ఫామ్ లో అప్లోడ్ చేయాలి.**

వ్యాసరచన అంశం డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు. అనే అంశాల మీద విద్యార్థులకు "ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు నిర్వర్తించడం జరుగుతుంది ఆన్లైన్లో 24 అక్టోబర్ 2025 వరకు సమర్పించవచ్చును. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు అభ్యర్థులను జిల్లా పోలీస్ కార్యాలయంలో బహుమతుల ప్రధానం చేసి, తదుపరి ఈ ముగ్గురు అభ్యర్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సంపాదించాలని అన్నారు.

**పోలీసులకు వ్యాసరచన పోటీలు:**

కానిస్టేబుల్ అధికారి నుండి ఏ ఎస్.ఐ స్థాయి అధికారి వరకు. పని చేయు ప్రదేశంలో లింగ వివక్ష ఎస్.ఐ స్థాయి అధికారి మరియు పై స్థాయి అధికారులకు క్షేత్ర స్థాయి లో పోలీసింగ్‌ను బలోపేతం చేయడం వ్యాసరచన పోటీలునిర్వహించబడతాయని తెలియజేశారు. ఈ వ్యాసరచన పోటీలను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో నిర్వహించాలని, 500 పదాలకు మించకుండా వ్యాసరచనలో పాల్గొని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డుల ప్రధానం మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలియజేశారు.

**షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు**

విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు, పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గించకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని, ప్రతిభ కనబరిచిన మొదటి మూడు ఫోటోలను, వీడియోలను జిల్లా స్థాయిలో ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఫోటోలు, వీడియోలు ఈనెల తేది 24 లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐటి కోర్ ఆఫీస్ లో అందించాలి.

# పోషకాహార ప్రాధాన్యంపై అవగాహన కల్పించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 16 ,( ప్రజాజ్యోతి ): పోషణ మాసం ముగింపు వేడుకలు గురువారం పట్టణంలోని దివ్య గార్డెన్స్ లో ఘనంగా జరిగాయి. మాతా, శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు చేపట్టిన పోషణ మాసం కార్యక్రమం ఎంతో ఉపయోగకరమన్నారు. ఇది ఒక్క నెల కార్యక్రమంగా కాకుండా, ప్రజల్లో నిరంతరం పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన పెంచేలా చర్యలు కొనసాగించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పోషకాహారం అందుతోందని భరోసా కల్పించాలని అన్నారు. ప్రతి చిన్నారి అంగన్వాడీలో చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గత నెల 17వ తేదీ నుంచి నేటివరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాల నివారణపై విస్తృత అవగాహన కల్పించామన్నారు. జిల్లాలోని 931 అంగన్వాడీల్లో ప్రతిరోజూ పోషక విలువలతో కూడిన సంపూర్ణ ఆహారం అందిస్తోందని, వైద్యారోగ్య శాఖ సహకారంతో గర్భిణీ స్త్రీలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నిర్మూలించే చర్యలు



కొనసాగుతున్నాయని వివరించారు. అంగన్వాడీ టీచర్లు పిల్లలను తమ సొంత బిడ్డలుగా చూసుకోవాలని, బాల్యంలో పోషకాహార లోపం అధిగమిస్తే భవిష్యత్తులో పిల్లలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగి, దేశ నిర్మాణానికి తోడ్పడతారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అంగన్వాడీ టీచర్లు, సిబ్బందిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్వాడీల్లో వందశాతం పిల్లలకు పోషకాహారం అందుతోందని, శాఖకు సంబంధించిన సూచికల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. భవిష్యత్తులో అన్ని సూచికల్లో మెరుగైన స్థానాన్ని నిలబెట్టేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పోషకాహారంపై నాటికలు, పాటల ద్వారా అవగాహన కల్పించారు.

# ఎల్ఐసీ ఏజెంట్ల సంఘ భవన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ



**నిర్మల్, అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంజులాపూర్ లో ఈరోజు ఎల్ఐసీ ఏజెంట్ ల సంఘ భవన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. ముందుగా ఎమ్మెల్యేకు స్వాగతం పలికి అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛమిచ్చి సన్మానం చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ల సంఘ భవన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎంపీ నిధుల నుండి రూ. 5 లక్షల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు.. రానున్న రోజుల్లో సంఘ భవనానికి మరిన్ని నిధులు విడుదల అయ్యేలా తనవంతు సహకారం అందిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, ఏజెంట్ల సంఘం అధ్యక్షులు గాండ్ల నారాయణ, ప్రధాన కార్యదర్శి పుప్పాల భాస్కర్, వినోద్, శ్రీనివాస్ , గంగాధర్ నాయకులు రాంనాథ్, మెడిసేమ్మె రాజు,ఆకుల కార్తీక్, సుంకరి సాయి తో పాటు పట్టణ బీజేపీ నాయకులు, ఎల్ఐసి ఏజెంట్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేపే శనిత్రయోదశి పర్వదినం.

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 16 ,( ప్రజాజ్యోతి ):** సకలజీవులకు కేవలం స్మరణ మాత్రం చేతనే భయభ్రాంతులకు గురి చేసే ఉగ్రరూపం శనీశ్వరుడు అని అటువంటి శని భగవానుని అనుగ్రహం కోసం ఈనెల 18న శని త్రయోదశి వస్తుందని స్థానిక జ్యోతిష్యులు అయిన శ్రీమాన్ ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన ప్రజాజ్యోతితో మాట్లాడుతూ శనీశ్వరుడు యొక్క కృపా కటాక్ష వీక్షణములు కలిగిన వ్యక్తి తిరుగులేని వ్యక్తిగా ఉంటాడని ఆయన తెలిపారు. ఆయన అనుగ్రహం లేకపోతే జాతక చక్రంలో ఎన్ని గ్రహములు అనుకూలంగా ఉన్నప్పటికీ అనేక కష్టాలు అనుభవించవలసి వస్తుందని ఆచార్యకళ్యాణ్ ఉద్ఘాటించారు. జ్యోతిష్య శాస్త్ర ప్రకారం శనీశ్వరుడు స్వతంత్రంగా ఫలితాలు ఇవ్వగలిగిన అత్యంత ప్రభావంతమైన గ్రహమని నవగ్రహాలలో ఆయన యువరాజు లాంటి గ్రహం అని వివరించారు.





### శనీశ్వరుని అనుగ్రహం కోసం

ప్రతి శనివారం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రదక్షణాలు చేయడం అలాగే శివాలయాలలో ఉమ్మెత్త పువ్వులు సమర్పించడం నవగ్రహ ఆలయంలో 19 ప్రదక్షిణాలు చేయడం " ఓం శనీశ్వరాయ నమః "అను మంత్రమును లేదా " నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజం ! ఛాయామార్తాండ సంభూతం తం నమామి శనైశ్చర్యం !! అనే స్తోత్రం 9సార్లు పాటించడం చేయాలంన్నారు. వృద్ధులకు సేవ చేయటం , నువ్వులు ,బెల్లం కలిపిన ఉండలు పిల్లలకు పంచటం, మంగళవారం పేద దంపతులకు 19 ఎండు ఖర్జూరాలు దానం చేయటం వంటి కార్యక్రమాలు శనీశ్వరుని అనుగ్రహం పొందటంలో సహాయం చేస్తాయని ఆచార్య కళ్యాణ్ సూచించారు .మరీ కష్టమైన స్థితిలో ఉన్నవారు 8 శనివారాలు ఒక ఇనుప ప్రమిదలో నువ్వుల నూనె పోసి ఒక నల్లని వస్త్రంలో కొన్ని నల్ల నువ్వులు మూట కట్టి దానిని వత్తిలా చేసి దానిని ఇనుప ప్రమిదలో పెట్టి ఆంజనేయస్వామి ఆలయంలో గల శనీశ్వరుని ఎదుట వెలిగించాలనీ , నువ్వుల నూనెతో శనీశ్వరునికి అభిషేకం చేయటం కూడా ఉత్తమం అనీ ,ఆయన పాదాల వద్ద నువ్వులు ఉంచి ఒక ఆకులో బెల్లం నువ్వులు నైవేద్యం పెట్టి, తమ సమస్యలను విన్నవించుకొని, విముక్తి కలిగించమని వేడుకోవటం వల్ల కూడా అతి శీఘ్రంగా మంచి ఫలితాలు పొందవచ్చని కళ్యాణ్ తెలియజేశారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**

**నిర్మల్, అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంబించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2400/- ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, తక్కల రమణ రెడ్డి, సత్యం చంద్రకాంత్, విలాస్, ఒడిసెల అర్జున్,సాగర్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ సుంకరి సాయి, నాయకులు సాధం అరవింద్, జుట్టు దినేష్, గిల్లి విజయ్, సాత్విక్, నరేష్ , ప్రసాద్, మార్కెట్ కమిటీ సభ్యులు, రైతులు, పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# గౌడ్ అఫిషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ భవన నిర్మాణానికి భూమి పూజ

**నిర్మల్, అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు రూ. 5లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో గౌడ్ అఫిషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, మెడిసేమ్మె రాజు, తక్కల రమణ రెడ్డి, సత్యం చంద్రకాంత్, కరిపే విలాస్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ సుంకరి సాయి, నాయకులు సాధం అరవింద్, భూపతి రెడ్డి, ఒడిసెల అర్జున్, జుట్టు దినేష్, లింగ గౌడ్, నరేష్, ప్రసాద్, సాత్విక్ తో పాటు పట్టణ మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు, గౌడ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ం

# బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్.**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 16 ,( ప్రజాజ్యోతి ):** బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించు వివిధ రుణాలపై వివిధ శాఖల అధికారులతో కలిసి బ్యాంకర్లు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కొద్ది రోజులుగా బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న ఉపసంహరించుకొని నిధుల వివరాలను గుర్తించి, వారి సంబంధీకులకు, బ్యాంకు నియమాలు పాటిస్తూ, ఆ నగదును అందించాలని అన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, రైతులకు, వీధి వ్యాపారస్తులకు, విద్యార్థులకు అందించు రుణాల మంజూరులో ఆలస్యం చేయకూడదన్నారు. వివిధ రకాల రుణాలకు అర్హులైన దరఖాస్తుదారులకు సంబంధిత రుణాలను అందజేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల బ్యాంకు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు. విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఇప్పటివరకు ప్రజలకు బ్యాంకుల ద్వారా అందజేసిన రుణాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకులకు వచ్చే ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్, ఎస్బీఐ ఆర్ఎం రామచంద్ర రావు, జిల్లా అధికారులు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి 16 అక్టోబర్:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం. జిల్లాలో గల మూడు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2025 -26 విద్యా సంవత్సరానికి గాను ఐదవ నుండి తొమ్మిదవ తరగతులలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా సమన్వయధికారి యం. లలిత కుమారి తెలిపారు, దరఖాస్తు చేయ దలచిన విద్యార్థులు తేదీ 23.2.2025 నాడు నిర్వహించిన ప్రవేశ పరీక్షకు హాజరై ఉండాలి మరియు ఇప్పటివరకు జరిగిన ప్రవేశాల వివిధ దశలలో ఎక్కడ సీటు పొంది ఉండకూడదు. విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాలలో ఒక్క లక్ష యాభై వేలు మరియు పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయలు మించి ఉండకూడదు. విద్యార్థి 2024 -25 విద్య సంవత్సరంలో ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 4 -5- 6 -7 -8 తరగతులు పూర్తి చేసి ఉండాలి. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష మెరిట్ మరియు సంస్థ రిజర్వేషన్ నిబంధనలను అనుసరించి సీట్లు కేటాయించబడును. తగిన సంఖ్యలో ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులు లభించని పక్షంలో ప్రవేశ పరీక్షకు నమోదు చేసుకొని హాజరుకాని వారికి ద్వితీయ ప్రాధాన్యత మరియు ఇతరులకు తృతీయ ప్రాధాన్యత క్రమంలో లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయించబడును. అర్హత ఆసక్తి గల విద్యార్థులు తేదీ 17 -10- 2025 మరియు 18- 10- 2025 తేదీలలో ప్రవేశ పరీక్ష హాల్ టికెట్. కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రములు, నిజ నకలు పత్రములతో ఆదిలాబాద్ లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం 4:30 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. ఈ ఎంపిక క్రమంలో వివిధ గురుకుల పాఠశాలల్లో ఇప్పటికీ ప్రవేశం పొందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు మరియు ఎటువంటి బదిలీ దరఖాస్తులు స్వీకరించబడదని ఒక ప్రకటనలో తెలిపారు.



# రోడ్డు పక్క పిచ్చి మొక్కలు తొలగించిన గ్రామపంచాయతీ సిబ్బంది

**సారంగాపూర్ అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):** నిర్మల్ నుండి స్వర్ణ వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఉండడం వలన ఉదయం రాత్రి సమయాలలో నిర్మల్ పట్టణానికి అనేక వాహనాలు పని నిమిత్తమై, ఉద్యోగ నిమిత్తమై వెళ్లడం జరుగుతుంది నిత్యం,దీని ద్వారా రాత్రి సమయాలలో అడవి జంతువుల వలన ప్రమాదాలు జరిగి ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు.గమనించిన కొట్ల(బి )గ్రామ పంచాయతీ సెక్రటరీ కే.సుధాకర్, తమ గ్రామ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ల తో కొట్ల (బి )నుండి సారంగాపూర్ వరకు కొట్ల (బి )నుండి స్వర్ణ వరకు గల పిచ్చి మొక్కలను తొలగించారు.

# డ్రైనేజ్ వ్యవస్థ, ఎస్ టీ పీ ప్లాంట్ ల ఏర్పాటు పై సమీక్ష

**నిర్మల్, అక్టోబర్ 16,(ప్రజాజ్యోతి):** నిర్మల్ కేంద్రంలో ఈరోజు ఎస్ టీ పీ ప్లాంట్ ల ఏర్పాటు, మరియు డ్రైనేజ్ వ్యవస్థల పై జిల్లా ఐ డి వో సీ (కలెక్టర్ ) కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,కలెక్టర్ అభిలాష్ అభినవ్ ఆధ్వర్యంలో జిల్లా ఉన్నత అధికారులు, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ఎస్ టీ పీ ప్లాంట్ ల ఏర్పాటుకు సంబంధించి మురికి నీరు డ్రైనేజ్ ల ద్వారా చెరువుల్లో కావడం వల్ల చెరువులు కలుషితం అవుతున్న కారణంగా కేంద్రం ఎస్ టీ పీ ప్లాంట్ లను మంజూరు చేసింది. పట్టణంలో ప్రధానమైన జంక్షన్ లలో ఈ ప్లాంట్లను ఏర్పాటు చేసే దిశగా అధికారులకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. అనంతరం తదితర అంశాలపై చర్చించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కిషోర్ కుమార్, అర్ డి వో రత్నా కళ్యాణి, జిల్లా ఉన్నత అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఇంటింటికి కళాశాల అధ్యాపకులు



**సారంగాపూర్, అక్టోబర్ 16 (ప్రజాజోతి)** :మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు కళాశాలకు రావడంలేదని వారి ఇంటికి వెళ్ళి హాజరు శాతం మెరుగుపరచడం కోసం, నూతనంగా ఇంటర్మీడియట్ బోర్డ్ . ముఖ గుర్తింపు విధానం (ఎఫ్. ఆర్. స్) ప్రవేశపెట్టడం ద్వారా హాజరు శాతం లేకపోతే విద్యార్థులకు, అధ్యాపకులు చెప్పే పాఠాలు అర్థం కాలేక పరీక్ష లలో సరిగా వ్రాయలేరు అని రోజు కళాశాల కు వచ్చి చదువుకోవడంతో మంచి మార్కులతో పాస్ అవుతారని కళాశాల లో అదనంగా (టీ. టీ.సి.)(ఏంసెట్) (ఐ ఐ. టీ) క్లాసులు చెప్పడం జరుగుతుందని. వీటిని. మీ పిల్లలు సద్వినియోగం చేసుకుంటే వారి భవిష్యత్తు బాగుంటుందని తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలను రోజు తప్పకుండ కళాశాల కు పంపాలని. బోర్డు వారు కఠిన చర్యలు తీసుకుంటే పిల్లలు నష్టపోతారని పరీక్ష సమయం దగ్గరికి వచ్చిందని నిత్యం స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నామని మెరుగైన ఫలితాల కోసం కృషి సేస్తామని. అధ్యాపకులు అన్నారు. విద్యార్థుల ,తల్లిదండ్రులు తప్పకుండ కళాశాల కు పంపాలని ప్రభుత్వం మీ కోసం అన్ని వసతులు కల్పిస్తుంది వాటిని వినియోగించు కొని ఉన్నత స్థానం ఉడాలిని అన్నారు. ఈ కార్యక్రమం లో శంకర్, శ్రీనివాస్, గాంధీ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్16 ,( ప్రజాజ్యోతి ):** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మాణ అనుమతులు లభించిన ఇండ్ల పనులు ఆలస్యం కాకుండా దశలవారీగా పూర్తి చేయాలని సూచించారు. మార్క్ అవుట్, బేస్మెంట్ తదితర దశల్లో పూర్తయిన ఇండ్ల వివరాలను వెంటనే వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా ఇప్పటికే పూర్తి అయిన, కొనసాగుతున్న ఇండ్ల పనుల పురోగతిని సమీక్షించారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి పనులు వేగవంతం చేయాలని సూచించారు. తుది దశలో ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనచో మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయాలు కల్పించేలా చూడాలని అన్నారు. గ్రామ, మండల స్థాయి అధికారులు సమయానికి విధులకు హాజరు కావాలని, నిర్లక్ష్యం చూపినవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఈజీఎస్ నిధుల ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టిన చోట వాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంకా ప్రారంభం కాని పనులు తక్షణమే ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో హౌసింగ్, విద్యా, పంచాయతీ శాఖల అధికారులు, ఎంపీడీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 200 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

**బజార్ హత్నూర్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి ):** బజార్ హత్నూర్ మండలం లో ని గిర్నూర్ గ్రామంలో గురువా రం జాతీయ పశు వ్యాధుల ని వారణ కార్యక్రమంలో భాగంగా పశువైద్య అధికారులు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 200 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీ కాలు వేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ పర్వేజ్ అహ్మద్, గో పాల మిత్ర కార్యకర్తలు జాడే మారుతి, దుర్గాజీ, ఆఫీస్ బా య్ అరవింద్, రైతు దేవేందర్ తో పాటు పలువురు పశువుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 16 ,( ప్రజాజ్యోతి ):** పట్టణంలో వర్షాకాలం వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో కలిసి వర్షాకాలం పట్టణంలో వరద నీరు నిల్వ ఉండకుండా చేపట్టవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో భవిష్యత్తులో వరద నీరు నిల్వ ఉండకుండా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వర్షాకాలానికి ముందే నాళాల్లో పేరుకుపోయిన చెత్తా, చెదారం, తొలిగించినట్లు తెలిపారు. అవసరమైన చోట డ్రైనేజీల మరమ్మత్తులు చేపడతామని అన్నారు. వరద నీటి నియంత్రణకు అవసరమైతే నూతన నిర్మాణాలు చేపడతామని అన్నారు. పట్టణంలో వర్షపు నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించామని, ఆయా ప్రాంతాలలో ఇకముందు వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలంలో




భారీ వర్షాలు కురిసి, వరదనీరు చేరి, నిల్వ ఉండటం వల్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీరు రోడ్లపై నిల్వనుండకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగ్గా నిర్వహించాలని తెలిపారు. వరద నీటి నిల్వ నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇరిగేషన్, ఇంజనీరింగ్, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# 12వ సారి రక్తదానం చేసిన పల్లికొండ కార్తీక్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):** జీవన విధానంలో ప్రమాదాలు కావచ్చు ఇతర అనారోగ్య సమస్యలు కావచ్చు అత్యవసర సమయంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోయిన వారు వేలు,లక్షల్లో ఉన్నారు.సరైన సమయంలో సాటి మనుషులు స్పందించకపోవడంతో ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి పరిస్థితి రాకూడదని లక్ష్యంతో బాధపడుతున్న పేసెంట్లకు రక్తం దొరికే వరకు ఎదుటివారిని ప్రయత్నిస్తూ తన వంతుగా బాధ్యతగా మూడు నెలల ఒకసారి రక్తదానం చేస్తున్నాడు నిర్మల్ జిల్లా బోయవాడ కాలానికి చెందిన పల్లి కొండా కార్తీక్ నిర్మల్ జనరల్ ఆసుపత్రిలో లోలం గ్రామానికి చెందిన గుమ్ముల రాజన్న అనే పేషెంట్ కు ఏ పాజిటివ్ రక్తం కావాలి అని అనగానే వెంటనే వెళ్లి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. వీరికి సమయానికి ఆదుకున్న పల్లికొండ కార్తీక్ కు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# బీసీ సంఘాల బంద్ కు ముది రాజ్ సంఘాల సంపూర్ణ మద్దతు

**అదిలాబాద్ టౌన్ అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** 42 శాతం రిజర్వేషన్ ల అమ లు కోసం ,"జస్టిస్ ఫర్ బీసీ " పే రుతో బిసి సంఘాల జేఏసీ ని ర్వహిస్తున్న బంద్ కు ముదిరా జ్ మహాసభ అఖిలభారత కో లి సమాజ్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకు లు సంపూర్ణ మద్దతును ప్రక టించారు. ఈ మేరకు గురువా రం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పా టు చేసిన మీడియా సమావే శం లో అఖిలభారత కోలీ స మాజ్ జాతీయ కార్యవర్గ స భ్యులు డాక్టర్ బొజ్జ నారాయ ణ ముదిరాజ్, ముదిరాజ్ మ హాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య ముదిరాజ్ , తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు దా ర్ల శ్రీనివాస్ ముదిరాజ్ తదిత రులు మాట్లాడుతూ బీసీ సా మాజిక వర్గంలో అత్యధిక జ నాభా కలిగిన ముదిరాజులు రిజర్వేషన్ల సౌకర్యం లేక అన్ని విధాలుగా నష్టపోతున్నారని అన్నారు. ఈ నెల 18న బీసీ సంఘాలు చేపట్టిన బంద్ కు తమ సంఘాలు సంపూర్ణ మ ద్దతుని తెలియ జేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ బంద్ లోము ది రాజు శ్రేణులు అందరు కూ డా పాల్గొని మద్దతు తెలియ జేసి బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యాకే స్థానిక సంస్థలకు ఎన్నికలు ని




ర్వహించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో ముదిరాజ్ మహా సభ జిల్లా కార్యదర్శి ఈగల పా చ్చన్న, తెలంగాణ రాష్ట్ర ముది రాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి చాగంటి భగవండ్లు ముదిరాజ్, పట్టణ మాజీ కా ర్యదర్శి ఓరగంటి శ్రీనివాస్, మా జీ కోశాధికారి ఇండ్ల భూమన్న ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకులు జి.గంగన్న ముది రాజ్, మండుల దాసు ముది రాజ్, మాదవేని మోహన్ ము దిరాజ్, దయ్యాల సంతోష్ ము దిరాజ్, కొండ వెంకటి ముదిరా జ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**బోథ్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రానికిచెందిన జుమ్మేరాత్ పోశెట్టి ఇటీవల మహారాష్ట్ర లో డ్రైవింగ్ చేస్తూ ఆకస్మత్తుగా గుండెపోటుతో మరణించారు. దీంతో ఈ విషయాన్ని తెలుసుకున్న రాజ్ గోండ్ సేవాసమితి జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా పంద్రం శంకర్ మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులకు కష్ట కాలంలో అన్నివిధాలుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా ఉపాధ్యక్షులు రామెల్లి భోజన్న డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వేశ్వర్ రావ్ న్యాయవాది ఆడెపు హరీష్ మాజీ ఎంపిపి అప్క కిషన్ రాజ్ గోండ్ బోథ్ అధ్యక్షులు తోడసం గోపాల్ కుర్మే రాజన్న డోంగారి రమేష్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు తబ్బు దేవేందర్ చందు మచేందర్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా ఆవులను తరలిస్తే కఠిన చర్యలు

**-బోథ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ సాయి**

**బోథ్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** సోనాల మండలంలోని ఘన్ పూర్ చెక్ పోస్ట్ వద్ద గురువారం అక్రమంగా ఆవులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్సై శ్రీ సాయి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలను తెలుపుతూ మహారాష్ట్రలోని నాగ్ పూర్ నుండి హైదరాబాద్ కు భారీ కంటైనర్ తో కూడిన వాహనంలో 26 పశువులను అక్రమంగా తరలిస్తున్న క్రమంలో పట్టుకున్నట్లు పేర్కొన్నారు. పట్టుకున్న అనంతరము తనిఖీలు చేయగా నాలుగు పశువులు మరణించి ఉన్నట్లుగా తెలిపారు. దీంతో మిగిలిన 22 పశువులను




బజారత్నూర్ మండలంలోని గోశాలకు తరలించినట్లుగా పేర్కొన్నారు. ఈ క్రమంలో అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులను వాహనాన్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లుగా చెప్పారు. ఈ మేరకు నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని తెలిపారు. ఎవరైనా అక్రమంగా తరలిస్తే ఆవులను చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ లలో ఆకస్మిక తనిఖీలు చేసిన జెసి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 16,( ప్రజా జ్యోతి):** జిల్లాలో బెస్ట్ అవైలబల్ స్కీం లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తున్న పాఠశాలల ను గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ఆదిలాబాద్ లో ఉన్న సి. రాంరెడ్డి, కృష్ణ వేణి, ప్రగతి పాఠశా లల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో మాట్లాడారు. వి ద్యార్థుల హాజరు, వారికి అం దిస్తున్న సౌకర్యాల గురించి అ డిగి తెలుసుకున్నారు. వారి వెంట జిల్లా ఎస్సీ అభివృద్ధి అ ధికారి సునీత, ఏఎస్ డబ్లుఓ నారాయణరెడ్డి, పాఠశాల యా జమాన్యం ఆదినాథ్, వెదవ్యా స్, పెంటన్న ఉన్నారు.

# రైతులు పండించిన పంటలు తక్షణమే కొనుగోలు చేయాలి



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** పత్తి, సోయా,మొక్క జొన్న పంట కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతు లకు పగలు భోజనం, మంచి నీళ్ళ వసతి సౌకర్యం కల్పిం చాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ డిమాండ్ చేశారు. గురువారం అదిలాబాద్ జిల్లా కేం ద్రంలోనీ కలెక్టర్ కాన్ఫరెన్స్ హా ల్ లో జిల్లా కలెక్టర్ రాజర్శి షా,ఎస్ పి అఖిల్ మహాజన్, వ్యవసాయ ఉన్నత అధికారు లు, ఇతర ఉన్నత అధికారుల సమక్షంలో జరిగిన జిల్లా వ్యవ సాయ శాఖ%ద% ఉన్నత అధికా రుల సమన్వయ సమావేశం లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ మాట్లాడారు. కిషన్ కపాస్ యాప్ ద్వారా రైతులకు చాలా ఇబ్బ%శీ%ది అవుతుందని, బోథ్ నియోజకవర్గంలో చాలా గ్రా మాలకు సేల్ ఫోన్ సిగ్నల్స్ ఉం డవన్నారు. అలాంటి గ్రామాల కు ప్రత్యేక అధికారులను ని య మించాలని, కిసాన్ కపాస్ యాప్ లో స్లాట్ బుకింగ్ చే యాలని అనుకునే గిరిజన మారుమూల గ్రామాల గిరిజన ప్రజలకు అది సాధ్యం అయ్యే పని కాదన్నారు. అధిక వర్షాల వల్ల అష్ట కష్టాలు పడి పంటలు పందించటం రైతులకు ఒక య జ్ఞంలా ఉంటుందని, మళ్ళీ పం డించిన పంటలు గిట్టుబాటు కోసం మహా యాగం చేయాల్సి న పరిస్థితులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు లకు కష్టం కాకుండా మును పటి మాదిరిగా స్థానిక రైతు వే దికల్లో సహాయకుల ద్వారా రైతులకు స్లాట్ బుకింగ్ చేస్తారో, ఇంకా ఏమి చేస్తారో కానీ రైతు లకు న్యాయం, పంటకు గిట్టు బాటు ధర కలిగే విదంగా, అం ద చేసేవిధంగా అధికారులు శ్రద్దతో చొరవ తీసుకోవాలన్నా రు. ప్రపంచంలో డబ్లు టిఓ ఒ ప్పందం ప్రకారం ప్రపంచ దేశా ల పంటలు, వస్తువులు, ఇంకా వాణిజ్యం స్వేచ్ఛగా జరుగు తుందని, ఇలాంటి రోజుల్లో కూ డా ఈ రైతులు ఇంకా వారు పండించిన పంటలు స్వేచ్ఛగా అమ్ముకొనే రోజులు రాలేదని, అంటే రైతులు ఎంతటి క్లిష్ట ప రిస్థితిలో ఉన్నారో ఇట్టే తెలు స్తుందని అన్నారు. రాష్ట్రం లో ఏ జిల్లా వారు అదే జిల్లాలో అ మ్మే విధంగా కాకుండా రాష్ట్రం లో ఎక్కడైనా రైతు తన పంట ను అమ్ముకొనేవిదంగా సడలిం పు ఇవ్వాలని, రాష్టంలో గిట్టు బాటు లేకుంటే ఇంకా వేరే వి దంగా అయిన రైతులు లాభం పొందే విధంగా చర్యలుండాల ని కోరారు.

# రూా 90 వేల విలువైన టేకు కల ప స్వాధీనం

**ఇచ్చోడ రూరల్, అక్టోబర్ 16, (ప్రజా జ్యోతి):** జిల్లా అటవీ అధికారి రేవంత్ చంద్ కు వచ్చిన సమాచారం పై వారి ఆదేశాల మేరకు ఎఫ్ ఆర్ ఓ టాస్క్ ఫోర్స్ ఆదిలాబా ద్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ సి బ్బంది సిరి చేల్మ సిబ్బంది కలి సి గుండాల గ్రామ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో సోదా లు చేసి సుమారు ? 90 వేల వి లువైన 9 టేకు దిమ్మలు స్వాధీ నం చేసుకొని కేసు నమోదు చే సి ఇచ్చోడ ప్రభుత్వ డిపో కి తరలించి దర్యాప్తు చే స్తున్నట్లు గంటల శ్రీనివాస్ రెడ్డి ఎఫ్ ఆర్ ఓ తెలిపారు. వారికోచ్చిన సమాచారం లో గుండాలా గ్రామస్తులు అక్రమంగా అడవిలో నరికి వాటిని చెక్కలు సైజులు గా కోయడానికి గుట్ట పై సిద్ధం చేసుకోగా అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు పారిపోయిన దుండగుల పై చట్ట పరమైన చర్యలు తీసు కుంటామని తెలిపినారు.. ఈ సోదాలో డిఆర్ ఓ అమర్ సింగ్, కవిత బీటు అధికారులు సజన్ లాల్, భీంజి నాయక్, రాకేష్, స్వాతి, డ్రైవర్ సాయి కుమార్ బేస్ క్యాంప్ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పత్తి, సోయా కొనుగోలు త్వరి తగతిన ప్రారంబించాలి

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**




**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 16, (ప్రజా జ్యోతి) :** రైతులు పండించిన పత్తి, సో యా పంట కొనుగోళ్ళను త్వ రిత గతిన ప్రారంభించాలని ఆ దిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ లోని సమావేశ మం దిరంలో పత్తి కొనుగోళ్లపై బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహజన్ తదితరులతో కలిసి ఏర్పాటు చేసిన సమీక్ష సమా వేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పా యల్ శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ గురించి పూర్తి స్థాయిలో రైతులకు అవ గాహన కల్పించాలని అన్నా రు. రైతులు సైతం కపాస్ కిసా న్ యాప్ లు సద్వినియోగం చే సుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా రైతులకు కొను గోళ్లలో ఇబ్బందులను తొలగిం చడం జరుగుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ యార్డులో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు మద్దతు ధర లభించాలనే ఉద్దేశంతోనే సిసిఐతో త్వరలో కొనుగోలు ప్రారంభించడం జరుగుతుందన్నారు.



# క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 16, (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహి స్తున్న ఆధార్ అప్డేట్ క్యాంపు లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కోరారు.గత రెండు రోజులుగా ఆదిలాబాద్ అర్బన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెం బర్ వన్, మావల మండలం మావల ఉన్నత పాఠశాల, ఆ దిలాబాద్ రూరల్ మండలం ఎంపీపీఎస్ యాపలగూడ పాఠశాలలో జరుగు తున్న ఆ ధార్ కరెక్షన్, బయోమెట్రిక్ అ ప్డేట్, బర్త్ సర్టి ఫికెట్, రెసిడెన్సి సర్టిఫికెట్స్ క్యాంపులను స ద్వినియోగం చేసుకోవాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి తెలిపారు. ఈ క్యాంపు లలో అన్ని సర్టిఫికె ట్స్ అన్ని విద్యార్థులకు ఎటు వంటి ఇబ్బంది కలగకుండా ఒకే దగ్గర తీసుకునే విధంగా ఏర్పాటు చేశామని, దీనివల్ల మన జిల్లా విద్యార్థులు అపార్ ఐడిని అందరూ కలిగి ఉండడా నికి సహకరిస్తుందని, దీనిని అందరూ సద్వినియోగం చేసు కోవాలని ఈ మూడు మండలా ల పరిధిలోని పాఠశాల ప్రధానో పాధ్యాయులు తమ పిల్లల ఆధార్ కార్డులలో అపారు జన రేషన్ కు ఏమైనా ఇబ్బందులు ఉంటే తప్పనిసరిగా ఏమైనా కరెక్షన్స్ ఉంటే ఈ కేంద్రాలలో చేయించుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ము నిసిపల్ కమిషనర్ సి వి ఎన్ రాజు, ఈ డిస్టిక్ మేనేజర్ రవి, సెక్టోరల్ అధికారులు రఘు, రమణ, తిరుపతి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలా దేవి, మండల విద్యాధికారులు సోమయ్య, రమేష్ రెడ్డి పాల్గొ న్నారు.

# ఆహారపు అలవాట్లే ఆరోగ్యానికి కీలకం

**బోథ్, అక్టోబర్ 16 (ప్రజా జ్యోతి):** సోనాల మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో గురువారం ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పిల్లలు ఇంటి వద్ద చేసినటువంటి పలు రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఆహార పదార్థాలను పరిశీలిస్తూ రుచులను ఆస్వాదించారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నాణ్యమైన,సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలి అని తెలియచేశారు. ముఖ్యంగా జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని సూచించారు. సాంప్రదాయ వంటకాలే ఎంతో మేలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ చైతన్య,ఓరుగంటి ఇస్తారి,ఉపాధ్యాయ బృందం పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు..

